Hyderabad Mirror

# కెనరా హెచ్ఎస్‌బిసి బ్యాంకస్యూరెన్స్‌ల 82శాతం వృద్ధి

Canara HSBC
Life Insurance
with Oriental Bank of Commerce

హైదరాబాద్, ఏప్రిల్ 20: కెనరా హెచ్ఎస్‌బిసి ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 2010-11 ఆర్థిక సంవత్సరంలో గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 83శాతం వృద్ధిని సాధించింది. భారతదేశ రెండు అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థలైన కెనరా బ్యాంక్, ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌లతో పాటుగా హెచ్ఎస్‌బీసి ఇన్సూరెన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌ల జాయింట్ వెంచర్ కెనరా హెచ్ఎస్‌బిసి ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నిలిచింది. మార్చి నెలలో కెనరా హెచ్ఎస్‌బిసి ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ. 265 కోట్లను అర్జించింది. 2010-11 ఆర్థిక సంవత్సరానికి రూ. 1532 కోట్లను ప్రీమియమ్‌లుగా స్వీకరించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 1,11,000 పాలసీలను జారీ చేసింది. కార్యకలాపాలు ఆరంభించిన మూడేళ్ళ కంటే తక్కువ వ్యవధిలోనే, నూతన బిజినెస్ ప్రీమియం ఆదాయానికి సంబంధించి, కంపెనీ నేడు పది అగ్రగామి ప్రైవేటు కంపెనీల్లో ఒకటిగా నిలిచింది. పంపిణీని పూర్తిగా భాగస్వామ్య, వాటి అనుబంధ సంస్థల ద్వారానే చేపట్టి బ్యాంకస్యూరెన్స్ నమూనాకు గల శక్తి సామర్థ్యాలను కంపెనీ నిరూపించింది. పంపిణీ బాధ్యతలు చేపట్టిన బాంకుల కార్పొరేట్ విభాగంతో పాటుగా పట్టణ, గ్రామీణ ప్రజలను సంస్థ చేరుకోగలుగుతోంది. ఈ సందర్భంగా కెనరా హెచ్ఎస్‌బిసి ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాన్ హోల్డెన్ మాట్లాడుతూ కంపెనీ సాధించిన ఈ వృద్ధి బ్యాంక్ అస్యూరెన్స్ నమూనా, నాణ్యమైన విక్రయాల ఫలితంగానేనని అన్నారు. ఇవన్నీ కూడా కస్టమర్ల విశ్వాసం చూరగొనేలా చేశాయని పేర్కొన్నారు. నియంత్రణపరమైన మార్పులు బాగా చోటు చేసుకున్నప్పటికీ, భాగస్వామ్య సంస్థల, సిబ్బంది అంకిత భావం కంపెనీని పటిష్టమైన ప్రైవేటు జీవిత బీమా సంస్థల్లోఒకటిగా చేసిందని అన్నారు.